క్లాసులో పాఠం చెప్పడం పూర్తి కాకుండానే బెల్ మోగింది. నారాయణ మాస్టారు మిగిలిన పాఠం రేపు చెప్తానని పుస్తకం మడిచి బల్లమీద పెట్టి క్లాసునుండి బయటకొచ్చారు. తరువాత లీజర్ పిరియడైనందున టీచర్స్ రూమ్‌లోకెళ్ళి పోస్టుబాక్స్‌లో తనకేమైనా ఉత్తరాలున్నాయేమో నని చూసుకున్నారు.

తన కూతురు అరుణ రాసిన ఉత్తరం కని పించగానే ఆయన మనసు సంతోషంతో నిండిపోగా

పట్టించుకోవద్దని మరీ, మరీ కోరుతున్నాను. మీ రాకకై ఎదురుచూస్తూ వుంటాను.

ఇట్లు
మీ కూతురు
అరుణ

మరోసారి, మరోసారి చదువుకున్నాక ఆయన మనసు బాధతో నిండిపోయింది. పెళ్ళయిన మూడేళ్ళకు తనబిడ్డ తల్లి కాబోతోంది. మామూలుగా అయితే ఇంతకు రెట్టింపు సంతోషం కలిగి

# కనువిప్పు

## కమినేని కృష్ణకుమారి

కుర్చీలో కూర్చుని గబగబ చింపి చదివారు.

పూజ్యులైన నాన్నగార్కి నమస్కరించి వ్రాయుట. క్షేమం. మీరంతా కూడా క్షేమమేనని భావిస్తాను. మీకో శుభవార్త. మీరు తాతగారు కాబోతున్నారు. అందుకే నా ఆరోగ్యం ఏమంత బావుండటంలేదు. విపరీతంగా వాంతులవడంతో ఒంట్లో చాలా నీరసంగా వుంటోంది. మా అత్త గారిలోను, మా వారిలోను మార్పన్నది శూన్యం. నాకేమో సున్నుండలు, చేటి పకోడీలు లాంటివి తినాలని, కనీసం రెండు రోజులన్నా మీ ఇరువురి దగ్గర వుండాలని కోరికగా వుంది. కాని ఓపట్టాన పంపుతారన్న నమ్మకంలేదు అమ్మనీ, మిమ్మల్ని చూడాలని, ఎప్పుడెప్పుడు నా కంటికి కనిపిస్తారా అని ఆతృతగా వుంది. కనుక ఎలాగైనా వీలు చూసుకుని ఒక్కసారి వచ్చి వెళ్ళండి. మా అత్తగారు, మావారు అన్న మాటల్ని నా కోసం

వున్న పళాన తామిరువురూ రెక్కలు కట్టుకుని అల్లుడి వాకిట్లో వాలేవారు. కాని అల్లుడు చేసిన పనికి అలా వెళ్ళడానికి మనస్కరించడంలేదు.

* * *

ఇద్దరు మొగపిల్లల తరువాత పుట్టిన ఆడపిల్లని చూడగానే అదో విధమైన ఆనందం కలిగింది. లేత కొబ్బరిలాంటి చెక్కిళ్ళతో తెల్లగా జాంపండులా వున్న అరుణ చూసిన ప్రతివాళ్ళకీ ముద్దొచ్చేది. అమాయకమైన బోసినవ్వులు, చిట్టిపొట్టి అడుగులు, ముద్దు ముద్దు మాటలతో మూలుగుతూ పసితనం అలరిస్తే, బడిలో వేశాక ప్రతిపాఠం కంఠస్తంగా చదివి ఫస్టుక్లాసులో పాసవుతుంటే, పదుగురూ మెచ్చుకుంటుంటే ఎంతగానో గర్వించాడు.

కమలకు మొదటినుండే మొగపిల్లలంటేనే ఇష్టంగా వుండేది. అరుణను గురించి తనెన్నిసార్లు పొగిడినా ఎంత గొప్పగా వున్నా ఒకేటికెళ్ళే పిల్లేగా అన్న నిరాసక్తత కనపరిచేది. దానితో అరుణకు తల్లి దగ్గరకంటే తండ్రి దగ్గరే ఎక్కువ చేరికగా వుండేది. పసితనాన తండ్రే స్నానం చేయించాలని, గౌను తొడగాలని, అన్నం తిని పించాలని మారాంచేసేది. కాస్త పెరిగాక ప్రతి విషయం తండ్రికి చెప్పడం, తండ్రి నడగడం, తండ్రి దగ్గరే పడుకోవడంచేసేది. ఒక్కరోజు కూడ తండ్రిని విడిచి వుండేదికాదు. అంత అల్లారు ముద్దుగా పెరిగింది. తన కూతురుయొక్క గొప్పతనాన్ని పదేపదే పొగుడుతూ "ఎదురు కట్నం ఇచ్చి చేసుకునే వాడికే ఇచ్చి పెళ్ళిచేస్తా" ననేవాడు. "ఇద్దరు కోడళ్ళకు ఎదురు కట్నమిచ్చి చేసుకొచ్చిన నాడుగదా మీ కూతురుకు పెళ్ళయ్యేది" అని నవ్వేది కమల.

అలా కొడుకు లిద్దరితో పాటు అరుణను కూడ కాలేజీలో చేర్పించి బి.యస్.సి. వరకూ చెప్పించాడు. మంచి అందమైనదీ, తెలివైనదీ, చదువు కున్నదీ అయిన అరుణకు అంత అందమైన, మంచి డిగ్రీవున్న వాడికే ఇచ్చి పెళ్ళి చెయ్యాలని వరులకోసం వెతకసాగాడు.

ఇంజనీరింగ్ చదివి, ఉద్యోగం దొరక్క నిరుద్యోగిగా వున్న రమేష్ దొరికాడు. ఒక్క ఉద్యోగం తప్పించి అంద చందాలలోనూ, గుణ గణాలలోనూ సమవుజ్జీగా కుదిరినందున పెట్టవల సిన లాంచనాలన్నీ పెట్టి పదవేల కట్నం ఇచ్చే ట్టుగా ఒప్పందం కుదుర్చుకుని పెళ్ళి ఖాయ పర్చాడు. రెండు నెలలనాటికి మంచి ముహూర్తం కుదిరింది పెళ్ళి కుదిరిన వేళావిశేషమేమోగాని రమేష్‌కు వున్న వూళ్ళోనే మంచి ఉద్యోగం దొర కడం, జాయినవడం జరిగింది.

పెళ్ళికి ముందే రమేష్‌కు ఉద్యోగం దొర కడం, అరుణతోపాటు నారాయణ మాస్టారుకు, కమలమ్మకుకూడ చాలా సంతోషాన్ని కలిగించింది. అందుకే పెళ్ళి చాలా సంబరంగా జరిపించారు.

కాని రమేష్ అలక పాన్పుమీద తనకు స్కూటర్ కొనిపెట్టాలని అడిగేసరికి నారాయణం గారి గొంతులోపచ్చి వెలక్కాయ ఇరుక్కున్న ట్టుగా బాధపడుతుంటే పెళ్ళి కొడుకు తల్లి ఇచ్చే దాకా కాదని మరింత పట్టుపట్టింది. అప్పటికే లాంచనాలన్నీ పెట్టడం, కట్నం ముట్టడం జరిగి పోయింది.

బ్రాహ్మణ కుటుంబంలోపుట్టి బడి పంతులుగిరీ చేస్తూ ఆమాత్రం కట్నం ఇచ్చి, ఆ విధంగా పెళ్ళి జరిపించడమే తలకుమించిన భారమైంది. స్కూటరంటే మాటలా, ఏడు వేలన్నా లేనిదే రాదు. ఇప్పటికే కొంత అప్పులో మునిగాడు. మొగపిల్లల చదువులింకా పూర్తికానందున తన

**పెళ్ళయిన మూడేళ్ళకు తనబిడ్డ తల్లి కాబోతుంది. మామూలుగా అయితే ఇంతకు రెట్టింపు సంతోషంకలిగి వున్నపళాన తామిరువురూరెక్కలు కట్టుకుని అల్లుడు వాకిట్లో వాలేవారు. కాని అల్లుడు చేసిన పనికి.... ?**

పల్లకాదని గట్టిగా చప్పాడు దానితో ఇరువురి నడుమ ఘర్షణ జరిగి "స్కూటర్ కొనిచ్చిననాడే నీ కూతుర్ని పంపమని" మొగ పెళ్ళి వారు అలిగి వెళ్ళారు. ఆ వెళ్ళడం, వెళ్ళడం ఆరు నెలలైనా వారివద్దనుండి ఎటువంటి కబురూరాలేదు. తన అసహాయతను మన్నించమనీ, అల్లుడ్ని పంపించ మనీ ప్రాధేయపడుతూ రమేష్ తల్లీ, తండ్రికి మూడు ఉత్తరాలు రాశారు. కాని వారి వద్దనుండి ఎటువంటి సమాధానం రాలేదు. చేసేదిలేక తనే బయలుదేరి వెళ్ళాడు. కనీసం మంచినీళ్ళు కావాలా అనన్నా అడగని ఆ ముగ్గురి వైఖరికే ఎంతగానో బాధపడుతూ ఇంటికి తిరిగొచ్చాడు.

తండ్రికి జరిగిన అవమానానికి అరుణ మనసు తుకతుక ఉడికిపోయింది. "మీకు భార్య కావాలో, స్కూటరే కావాలో తేల్చుకోండి. స్కూటరే కావాల్సినట్లయితే మీతో జీవితం పంచుకోవడానికి నేను సుముఖంగాలేను. దయచేసి నాకు విడాకు లివ్వాల్సిందిగా కోరుతున్నానంటూ" భర్తకు ఘాటుగా రెండు పేజీల ఉత్తరం రాసింది.

ఆ ఉత్తరం చదువుకున్న రమేష్ "నాకు నువ్వూ కావాలి. నీతోపాటు స్కూటరు కావాలి. మీ నాన్న స్కూటర్ ఇవ్వలేనినాడు పుట్టింటి వారితో సంబంధం శాశ్వతంగా తెగతెంపులు చేసుకుని, నేనే సర్వస్వం అనుకుని నీవురా. సంతోషంగా నా జీవితంలోకి ఆహ్వానిస్తానని" రాశాడు

ఆ ఉత్తరం చదివిన అరుణ బాగా ఆలోచించింది ఎప్పటికైనా ఆడదానికి అత్తిల్లు శాశ్వతంగాని, పుట్టిల్లు కాదు గదా? తన సర్వస్వం ఆయనే కాని ఇతరులు కాలేరుగదా? ఆయన కోరినట్లు వెళ్ళడమే మంచిదని నిర్ణయించుకుని తల్లీ, తండ్రికి చెప్పింది. "ఎప్పటికైనా వెళ్ళవలసిన




దానవే కనుక మా గురించి నువ్వేమీ బాధపడొద్దు. నువ్వు సుఖపడటమే మాకు కావలసిందనడంతో" అరుణ ఒక్కతీ బయలుదేరి అత్తవారింటికెళ్ళింది.

"తండ్రి స్కూటర్ పెట్టలేనివాడంటూ" భర్తా, అత్తగారూ అస్తమానం దెప్పిపొడుస్తుంటే చేసేదిలేక గుడ్లనీళ్ళు గుడ్ల కుక్కుకునేది అరుణ.

తన పంచప్రాణాలూ అరుణేనన్నంత అపురూపంగా పెంచుకున్న నారాయణగారు అరుణను చూడందేవుండలేకపోయారు వాళ్ళేమన్నాసరే తను మాత్రం తన బిడ్డను చూడాల్సిందేనని కూతుర్ని,

అల్లుడికి బట్టలుకొని భార్యను వెంటపెట్టుకుని బయలుదేరి వెళ్ళారు.

"స్కూటరిచ్చిననాడే మీ కూతుర్ని చూడ నిచ్చేది. అప్పటివరకూ మీరీ ఇంటికి రావడానికి వీల్లేదంటూ" గుడ్డలుతిప్పి ముఖానకొట్టి, పలు రకాలుగా దుర్భాషలాడి పంపించింది వియ్యపురాలు.




అప్పటినుండి అరుణ తన క్షేమ సమాచారాలు తెలుపుతూ చాటుగా అప్పుడప్పుడూ ఉత్తరాలు రాయడం తప్పించి, తాము వెళ్ళడంకాని, ఉత్తరాలు రాయడం కాని మానేశారు.

* * *

ఇప్పుడీ ఉత్తరం చూశాక చిట్టితల్లి ఎంతగా అవస్థపడుతుందోనని అమితమైన ప్రేమ, జాలితో నిండిపోయింది ఆయన మనసు.

ఇంటికొస్తూనే ఆ సంతోషవార్తను భార్యకు వివరించి "ఈ సమయంలో వాళ్ళేదన్నా మనం పట్టించుకోకుండా మనపిల్లని మనం చూసుకోవాలి. దానికిష్టమైన పిండివంటలన్నీ చెయ్యి. తీసుకెళ్దాం" అన్నారు.

వార్త విన్న కమలమ్మ సంతోషించినప్పటికీ అల్లుడివాకిట్లో కెళ్ళాలంటే మాత్రం అహం అడ్డొచ్చింది. "నా ఇంటికొచ్చిన కోడళ్ళని నా ఆడపిల్లల్లా చూసుకుంటాగాని పరాయింటికెళ్ళిన పిల్ల మీద నేనంతగా మమకారం పెంచుకోలేదు. ఆడదై పుట్టాక అమ్మకావడం సహజమే కాని, అన్నిమాటలన్న వియ్యపురాలి గడపలోకి మాత్రం చస్తే అడుగుపెట్టనండి" ఆయనెన్నివిధాల నచ్చచెప్పినా వినకపోయేసరికి చేసేదిలేక అరుణకిష్టమైన పిండి వంటలన్నీ చేయించుకుని తనే బయలురివెళ్ళారు.

వెళ్ళేసరికి వియ్యపురాలు, వియ్యంకుడు ఎదురుగా వరండాలోకూర్చుని వున్నారు. సంచులు, సాగరాలతో దిగిన వియ్యంకుడ్ని చూసి ఆవిడ ముఖం చాటంతయింది. "రండి" అంటూ ఇరువురూ సాదరంగానే ఆహ్వానించారు. వాళ్ళలో

కలిగిన మార్పుకు నారాయణంగారు లోలోన సంతోషిస్తూ కూతురు యోగక్షేమాలడిగారు.

"కడుపన్నాక వేవిళ్ళనేవి వుండవా ఏమి? దానికేం బాగానేవుంది" అన్న ఆవిడ పెడసరం మాట ఆయన మనసులో ములుకులా గుచ్చుకుంది. ఆవిడలా అంటూనే సంచుల్లోవున్న క్యాన్ల మూతలు తీసి అన్నీచూసి ఒక్కోటి తీసుకుంటూ గబగబ తినసాగింది. బస్టాండ్‌లో నల్లద్రాక్షలు కనపడితే అరుణకిష్టమని గుత్తి పళాన కొన్నాడు ఆవిడ తామరాకులో చుట్టిన గుత్తి గుత్తి నోట కరుచుకుని తథవకు నాలుగైదు పళ్ళు చొప్పున పసపస నములుతుంటే ఆయన ప్రాణం విలవిలలాడిపోతోంది.

కమ్మని నెయ్యితో చుట్టిన సున్నుండలు - వెన్నతో చేసిన చేతి పకోడీలు, లడ్డూలు, జిలేబీలు, జంతికలు ఒకటేమిటి అన్నీ ఖరీదుగల వంటకాలే. అవన్నీ ఒక్కటికూడా జారిపోకుండా అరుణ తినాలని, వాటి బలమంతా అరుణ కడుపులోని శిశువుకు పట్టాలని, తనకు దబ్బపండులాంటి మనవడు పుట్టాలని చాలా కోరికగా వున్నందున ఆవిడలా తింటుంటే ఆయన చూస్తూ వూర్కోలేక పోయారు.

"అవన్నీ అమ్మాయి కిష్టమని ఎంతో ప్రయాసపడి చేయించుకొచ్చాను" అన్నాడు.

అంతే ఆవిడ తినే లడ్డూ నేలకేసికొట్టి "ఇంట్లో నీ కూతురొక్కతే మనిషికానీ, మేమంతా మనుషులంకామా? ప్రేమ కారిపోతోందని పెద్ద పట్టుకొచ్చావు పనికిరాని పిండివంటలు. మేము తింటానికి వీల్లేనప్పుడు, నీ కూతుర్నెలా తిననిస్తాను? తీసుకెళ్ళు తీసుకెళ్ళంటూ" తిప్పి కొట్టింది. ఏమీ చెయ్యలేని అసహాయురాల్లా గుడ్లనీరు గుడ్లకుక్కుకుంటూ నిలబడిన కూతుర్నిచూసి కడుపు తరుక్కుపోగా అక్కడింకొక్క క్షణం నిలవలేక తిరుగు ప్రయాణమైవచ్చారు. జరిగినదానికి కమలమ్మ చాలా బాధపడింది. ఆవిడ తింటుంటే పోనీ అని వూరుకోవాలిగాని ఈయనలా అనడం, రభస చేసుకోవడం ఏం బాగుంది? పిల్లకోసం అన్నాక పిల్ల ఒక్కతే తింటుందా? ఇంట్లో అందరూ తినరా ఏమి? ఈయనదంతా చోద్యం కాకపోతే?' అనుకుని భర్తనేమీ అనలేక మౌనముగా వూరుకుంది.

* * *

"తనకు నెలలు నిండాయని, కాన్పుకోసం హాస్పిటల్లో జాయిన్ చేశారనీ, కాన్పు సమయాన్ని తల్చుకుంటే తనకు భయంగావుందని ఆ సమయంలో మీ ఇద్దరూ తప్పక నాదగ్గరే వుండాలనీ, లేకపోతే నేనేమైపోతానోనని బాధగా రాసిన అరుణ ఉత్తరం చదువుకుని ఇరువురూ వున్న పళాన బయలుదేరి విశాఖపట్నం వెళ్ళారు. అరుణను జాయిన్ చేసిన ఓ ప్రయివేటు నర్సింగ్ హోమ్ వెళ్ళేసరికి సురేష్, అతని తండ్రి వరండాలో కూర్చుని వుండటంతో ఆతృతగా వియ్యంకుడి దగ్గరకెళ్ళి "అమ్మాయెలా వుంది?" అని అడిగారు నారాయణంగారు. "ఉదయంనుండి నొప్పులు పడుతోంది" అన్నారాయన. బాధకు ఓర్చుకోలేక "అమ్మా, నాయనా" అని అరుస్తున్న అరుణ కేకలు ఆ వరండాలోకి వినపడుతుంటే ఆ మాతృ హృదయాలు రెండూ బిడ్డను చూడాలని తల్లడిల్లిపోతూ ఆతృతగా వెళుతుంటే "ఆగండి మీరు నా భార్యను చూడ్డానికి వీల్లేదు" అన్నాడు కర్కశంగా రమేష్.

అది విన్న ఇరువురి కాళ్ళూ టక్కున ఆగిపోయాయి "బాబూ ఈ సమయంలో నువ్వలా అనడం సబబు కాదు. నా బిడ్డ నొప్పులతో బాధపడుతూ "అమ్మా, అమ్మా" అని నాకోసం కలవరిస్తోంది. ప్రతి స్త్రీ ఈ కష్ట సమయంలో తల్లియొక్క ఆప్యాయతను కోరుకుంటుంది. నన్ను చూడగానే నా బిడ్డకు తనుపడే బాధను తట్టుకోగలనన్న ధైర్యం కలుగుతుంది. మీ పంతాలూ, పట్టింపులూ పురుడే తరువాత చూసుకుందురుగాని ఇప్పటికి నన్నుపోనీ బాబూ" అంటూ కమలమ్మ దీనంగా అల్లుణ్ని వేడుకుంది.

అరుణ మీతో శాశ్వతంగా తెగతెంపులు చేసుకునే నాడొచ్చింది. చెయ్యవలసినవాళ్ళూ, చూడవలసినవాళ్ళూ అంతా లోపలవున్నారు. మీతో మాకెలాంటి అవసరమూ లేదు. వెళ్ళండసి" విసురుగా అన్నాడు. ముందే చెప్పి వుంచాడేమో నర్సు వచ్చి "ఈ వరండాలో కూర్చోడానికి వీల్లేదు. డాక్టరుగారొచ్చే వేళయింది. వెళ్ళండంటూ" తరుముతుంటే చేసేదిలేక ఇరువురూ వుస్సురంటూ నిట్టూరుస్తూ హాస్పిటల్ ఆవరణలో వున్న చెట్టుక్రిందికెళ్ళి కూర్చున్నారు. కమలమ్మ తనబిడ్డ కష్టాన్ని భగవంతుడే ఒడ్డెక్కించాలంటూ మౌనముగా రోదిస్తుంటే అల్లుడు ప్రవర్తించిన తీరుకు నారాయణంగారి మనసు అగ్నిలా మండిపోతోంది. "త్రాష్టుడు ఎంతపని చేశాడు? ఆడపిల్లను కని వీడికి కట్టబెట్టినందుకు నన్నింతగా అవమానిస్తాడా? నేను పడుతున్న బాధేమిటో వీడికి అర్థమవ్వాలంటే వీడిక్కూ వీడికి తప్పకుండా ఆడపిల్లే పుట్టాలి" అని కర్కశంగా అంటున్న భర్త మాటలకు అడ్డువస్తూ "ఆగండి. ఆగండి. వేలూ వుండే, కన్నా మందే తొందరపడి ఏమీ అనకండి. ఆడపిల్ల తండ్రి కమ్మని అల్లుణ్ని శపిస్తున్నారా? ఆ శాపఫలమే ఈవిధంగా పరిణమించిందేమోనని ఎందుకనుకోవడం లేదు మీరు?" అన్న భార్యమాటలు విని చివ్వున తలెత్తి ఆవిడ ముఖంలోకి చూస్తూ "ఇదంతా మీ నాన్న నాకిచ్చిన శాప ఫలమంటావ్" కోపంగా అంటుంటే ఆవిడ మౌనంగా తలొంచుకుంది.

* * *



మతి

"అయాం సారీ మిస్టర్! మీ ఆవిడ మతి స్థిరంగాలేదు..." అన్నాడు డాక్టర్ వేదాంతం.

"ఆ సంగతి నాకు ముందే తెలుసుగానండి, కొత్త జబ్బేమైనా వచ్చిందేమోనని..." అన్నాడు లోకనాథం.

—కె. ప్రసాద్ (గుంటూరు)





పొదుపు

"పొదుపు...పొదుపు అంటారు, మీరొక్క సారైనా పొదుపు చేశారా?" అడిగాడు కోదండం, కైలాసాన్ని.

"ఆఁ...చెయ్యకేం, మా ఆఫీసులో నలభై ఏళ్ళ లేడీ టైపిస్ట్‌ను తీసేసి ఇరవై ఏళ్ళ టైపిస్ట్‌ను పెట్టా" చెప్పాడు కైలాసం.

—కె ప్రసాద్ (గుంటూరు)

శివాలయంలో పూజారిగా వుంటున్న శాస్త్రి గారికి తొమ్మిది మంది సంతానం. అందరిలోకి పెద్దది కమల. పండు పండిన ముసలితండ్రి "పిల్ల పెళ్ళి చూడకుండా కన్ను మూస్తానేమో త్వరగా పెళ్ళి చెయ్యమని" చెవినిల్లు కట్టుకుని సతపోరు తుంటే పూజారితనమూ, కొద్దిగా నాటువైద్యం చెయ్యడం తప్పించి ఏ ఇతర ఆస్తి పాస్తులూలేని శాస్త్రిగారు అర్థ వెయ్యి నూటపదహార్లు కట్నమిచ్చి పదహేనేళ్ళ కమలను నారాయణానికిచ్చి పెళ్ళి జరిపించారు.

నారాయణం ఎనిమిదో క్లాసు వరకూ చదువు కున్నాడు. చిన్నపిల్లలకు ఇంట్లోనే ప్రైవేటు చెప్పుకునేవాడు. కమలను చేసుకున్న వేళా విశేష మేమోకాని పెళ్ళయిన నాలుగు నెలలకే నారాయ ణానికి మిడిల్ స్కూల్లో టీచర్ ఉద్యోగం దొరి కింది. అతని తల్లిదండ్రులకు అదెంతో సంతోష దాయకమైనందున "అల్లుడికి వెండి పళ్ళెం కొనివ్వమని శాస్త్రిగారిని కోరారు" ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న శాస్త్రిగారు "తనవల్ల కాదన్నారు" తమకు ఇచ్చిన లాంఛ నాలు సంతృప్తిగా లేవని తమ కొడుక్కి పెట్టిన బట్టలు ఖరీదుగా లేవని ఆరోపిస్తూ వెండిపళ్ళెం ఇవ్వక తప్పదని, పళ్ళెంతోసహా నీ కూతుర్ని దిగవిడిచి వెళ్ళమని రాసిన వియ్యంకుడి ఉత్తరం చదువుకున్న శాస్త్రిగారిని, ఆయన భార్య పార్వ తమ్మను ఏమైనా కృంగదీసింది. అప్పటికి రెండు నెలలనుండి పుట్టింటనున్న కమలను ఇరుగుపొరుగు అంతా అత్తవారు తీసుకెళ్ళడం లేదేమని అడుగుతుంటే సమాధానం చెప్పలేక బాధ పడుతున్నారు. పూటకు పన్నెండు విస్తళ్ళు తేవా ల్సిన ఆ ఇంట్లో తిండి ఖర్చును తట్టుకోవడమే ఎంతో గగనంగా వుంటే వెండిపళ్లెం ఎక్కడ తేగలుగుతాడు? అందుకే కూతుర్ని వెంట పెట్టు కెళ్ళి తన అసహాయతను తెలియజేశాడు.

అది విన్న నారాయణ, అతని తల్లీ మండి పడ్డారు. "నాకు వెండి పళ్ళెం ఇవ్వలేకపోయాక నా పెళ్ళానికి పుట్టింటికొచ్చే ఆశమాత్రం ఎందు కుండాలి? ఈరోజునుండి మీకు పెద్ద కూతురు లేదనుకోండి" అంటూ కమల మెళ్ళోవున్న పుట్టింటివారు పెట్టిన 'సూత్రం' తెంపి ఆయన కాళ్ళమీద పడేశాడు నారాయణ. ఆయనెంతగా నచ్చచెప్పినా వాళ్ళిరువురూ వినకపోయేసరికి 'సూత్రం' తీసుకుని మౌనంగా ఇల్లు చేరుకున్నా రాయన.

అత్తగారి సాధింపులు, భర్త విదిలింపులను భరిస్తూ కనీసం పుట్టింటికి ఉత్తరంరాసి యోగక్షే మాలను తెలుసుకునేపాటి ఆస్కారమన్నా లేక మౌనంగా కాలం గడుపుతోంది కమల. ఓయేడాది గడిచింది. మధ్యలో ఓసారి తండ్రి తమ్ముడు వచ్చి తీరని అవమానాన్ని పొందివెళ్ళారు. ఇదిలావుండగా శాస్త్రిగారి తండ్రి కన్ను మూశాడని తెలిసి తాము వెళ్ళకపోగా కమలను కూడా వెళ్ళనివ్వలేదు చిన్న ప్పటి నుండి తననెంతో అపురూపంగా పెంచిన తాతగారు పోయినందుకు కమల తనలో తానే ఎంతగానో కుమిలి పోయింది. తండ్రిని కోల్పోయిన, తన తండ్రిని పలకరించి రావాలని భర్తను మరీ మరీ అడిగింది. పుట్టింటికెళ్ళొస్తానని. లోకులు కూడా తలోరకంగా విమర్శిస్తుంటే పుట్టింట్లో పచ్చి మంచినీళ్ళు కూడా ముట్టకుండా రావాలని" భార్యచేత ఒట్టు వేయించుకుని మరీ పంపించాడు నారాయణ.

కమల భర్త మాటను జవదాటక తండ్రిని పలకరించి ప్రక్కవాళ్ళ ఇంట్లో భోజనంచేసి వచ్చింది. తరువాత కమలకు గర్భిణి అని తెలిసి కరకటశాస్త్రిగారు చలిమిడి, కొబ్బరుండలు చేయిం చుకుని తీసుకెళ్ళి 'అమ్మాయిని నాలుగురోజులుంచు కుని పంపిస్తాం పంపమని' అల్లుడ్ని అడగ్గా అటు పొద్దు ఇటు పొడిచినా నీకూతుర్ని పంపేదిలేదని, ఈ పనికిరానిసరుకు మాకవసరం లేదంటూ ఆయన తెచ్చిన చలిమిడీ, కొబ్బరుండలూ మురుగు గుంటలో పారబోసిన అల్లుడ్ని ఏమీ అనలేక అసహాయుడై ఇంటికి తిరిగొచ్చాడు.

కమలకు నెలలునిండి కాన్పు నొప్పులతో బాధ పడుతోందని ప్రక్కింటివాళ్ళు జాలి తలచి చేసిన కబురందగానే కరకటశాస్త్రిగారు, ఆయన భార్య వున్న పళాన బయలుదేరి వెళ్ళారు కాని పొరు గూరునుండి వచ్చిన ఆ దంపతులిరువురినీ లోనికి రానీయక, కూతుర్ని చూడనియ్యక పోయేటప్ప టికి కరకట శాస్త్రి గారికి కడుపంతా రగిలి పోయింది. పట్టరాని ఆవేశంతో అప్పుడు శపిం చారు అల్లుడ్ని కసిదీరా. 'నీకూ ఆడపిల్ల పుట్టి నీ కంటే ఘనుడైన అల్లుడు దొరికి ఇంతకింత అనుభవించాలని"

కమల నొప్పులతో మూడురోజులు బాధపడి చివరికెలాగైతేనేమి పండంటి మొగ బిడ్డను కన్నది. నారాయణ మామగారు శపించిన తీరును భార్యకు వివరించి 'నాకు ఆడ పిల్లలు పుట్టరు. పుట్టినా నా అల్లుడికి నేను వెండిపళ్ళెం కొనివ్వ



లేకపోను. ఒకటికి రెండు కొనిస్తానని' విరగబడి నవ్వుతుంటే కమల తన తండ్రి నిస్సహాయత కెంతగానో బాధపడింది. కాని నారాయణ తన కాలానికి అల్లుడి కాలానికి వెండి పళ్ళాన్నే అంచనా వేసుకున్నాడు. కాని స్కూటరడుగుతాడని కలలో కూడ వూహించి ఎరుగడు.

తనడిగిన వెండిపళ్ళెం ఇవ్వడానికి ఆనాడు తన మామగారికెంత స్థోమతలేదో ఈనాడు తనల్లుడడిగిన స్కూటరివ్వడానికి తనకూ అంతే స్థోమత లేదని తెలుసుకుని ఆనాడు తన మామ గారు తన బిడ్డను చూడనివ్వనందుకు ఎంత ఆవేదన చెంది తననంతగా శపించాడో అనుభవ పూర్వకంగా అర్ధమయ్యేటప్పటికి ఆయన మనసు బాధతో ద్రవించుకుపోయింది.

ఇంతలో ఎవరో వచ్చి "మీ అమ్మాయి ప్రసవించింది. మొగబిడ్డ పుట్టాడని చెప్పగా విని ఇరువురూ ఆలోచనల నుండి తేరుకుని హడావుడిగా పరిగెత్తారు.

తలుపు తోసుకుని లోపలికడుగు పెట్టిన నారాయణంగారికి ఎదురుగా కరకట శాస్త్రిగారు, ఆయన భార్య కనిపించేసరికి అమాంతం ఆయన పాదాలమీద వాలి "మామగారూ నన్ను క్షమించండని" వేడుకున్నాడు. ఇంతలో అరుణ మావారూ, మా అత్తగారూ చాలా మంచివారు నాన్నా. ఇదంతా అమ్మమ్మా, తాతయ్యాకావాలని మీకు కనువిప్పు కలిగేలా నాటక మాడించారంటుంటే"

"చాలమ్మా, చాలు ఈ జన్మకి శిక్ష చాలని చెంపలు వేసుకుని మనవడి బుగ్గలు ముద్దాడుతూ" మీకు మాత్రం ఆడపిల్ల పుట్టొద్దని ఆశీర్వదిస్తున్నాను. ఒకవేళ పుట్టినా మా మామగారూ, నేనూ మధ్య తరగతికి చెందినవాళ్ళం కనుక నా కోరిక ఆయనా, మీ ఆయన కోరిక తీర్చలేకపోయాం గాని, అల్లుడు ఇంజనీర్‌గా హైలెవల్లో ఉద్యోగం చేస్తున్నాడు కనుక తనల్లుడు రేపు కారడిగినా కొనివ్వగలడులే" అని ఆయనంటుంటే-

"ఆ రోజు అతగాడికి కారు నచ్చక విమానం అడిగితేనో?" అన్న కమలమ్మ మాటవిని అంతా గొల్లున నవ్వుకున్నారు. *



తల

"స్త్రీ ఎప్పుడూ తల వొంచుకునడవాలన్నారు పెద్దలు" అన్నాడు తారకం, లక్ష్మితో.

"సర్లెండి, చీరల షాపేదైనా దగ్గరపడిందేమిటి?" అంది లక్ష్మి.

—కె. ప్రసాద్ (గుంటూరు)